


# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 02-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 192 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలి

### వైద్య, ఆరోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న రిక్రూట్‌మెంట్ బోర్డు వెంటనే వాటికి సంబంధించిన ఖాళీలను భర్తీచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా కూడా సిబ్బంది లేరనే మాట రాకూడదని తెలిపారు.

సీఎం జగన్ మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, మందులు కూడా సరిపడా ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల దాదాపుగా సమస్యలు సమసిపోతాయని తెలిపారు. ప్రతి సమీక్షా సమావేశంలో కూడా సిబ్బంది ఎంతమంది ఉన్నారు? ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న దానిపై వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్ తాజా పరిస్థితులపై సీఎంకు వివరాలను అందించిన అధికారులు. రాష్ట్రంలో కోవిడ్ పూర్తిగా అదుపులో ఉందన్న అధికారులు. గత వారంరోజుల్లో దేశ వ్యాప్తంగా నమోదైన కేసుల్లో ఏపీ 23 స్థానంలో ఉందన్న అధికారులు.

ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య కేవలం 24 మంది మాత్రమేనని తెలిపిన అధికారులు.

వీరంతా కోలుకుంటున్నారని వెల్లడి. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహించామని, చాలా స్వల్ప సంఖ్యలో లక్షణాలు ఉన్నవారిని గుర్తించామన్న అధికారులు. లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నామని వెల్లడి. ప్రతి వైయస్సార్ క్లినిక్‌లో కూడా 20 ర్యాపిడ్ టెస్ట్ కిట్లను ఉంచామన్న అధికారులు. 14 ఆర్టీపీసీఆర్ ల్యాబులు పనిచేస్తున్నాయని

తరువాయి 2లో..

## విడాకులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు



ఢిల్లీ: వివాహాల రద్దుపై సుప్రీం కోర్టు సోమవారం సంచలన తీర్పు వెల్లడించింది. కలిసి బతకలేని స్థితిలో ఆ జంట విడాకుల కోసం ఆర్నెళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని, వెంటనే విడాకులు మంజూరు చేయొచ్చని వ్యాఖ్యానించింది. ఈ మేరకు తమకు విశిష్ట అధికారాలు ఉన్నాయని గుర్తు చేసింది సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం.

విడాకులు కోరే జంట నడుమ కోలుకోలేని విభేధాలు, సమస్యలు పరిష్కారం కానీ స్థితి తలెత్తినప్పుడు.. కలిసి జీవించలేని స్థితి నెలకొంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఆ వివాహాన్ని వెంటనే రద్దు చేసే అధికారం రాజ్యాంగంలోని ఆర్టికల్ 142(విశిష్ట అధికారం) కింద తమకు ఉంటుందని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఇలాంటి కేసుల్లో పరస్పర అంగీకారంతో విడిపోయేందుకు విధించే ఆర్నెళ్ల గడువు ప్రస్తావనే ఉండబోదని స్పష్టం చేసింది. తద్వారా ఫాస్ట్ ట్రాక్ విడాకులకు తెర తీసింది సర్వోన్నత న్యాయస్థానం.

హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13 (B).. ప్రకారం పరస్పర అంగీకారంతో విడాకులు కోరవచ్చు. కుటుంబ న్యాయస్థానాల్లో విడాకుల కోసం సుదీర్ఘంగా

తరువాయి 2లో..

## ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు విడుదల

అమరావతి, (విజయభాను న్యూస్) : ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. ఉద్యోగులకు, పెన్షనర్లకు 2022 జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డీఏలను విడుదల చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. G.O. వీం. No 66 ద్వారా ఉద్యోగులకు డీఏ.. G.O. వీం. No. 67 ద్వారా పెన్షనర్లకు DR 2.73 మంజూరు చేసింది. ఈ కొత్త డీఏను జూలై 1, 2023 నుంచి జీతంతో కలిపి ప్రభుత్వం అందజేయనుంది. కాగా జనవరి 2022 నుంచి జూన్ 2023 వరకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను.. సెప్టెంబర్, డిసెంబర్, మార్చి నెలల్లో 3 సమాన వాయిదాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లించనున్నారు. ఈ కొత్త డీఏతో కలిపి ఉద్యోగుల మొత్తం డీఏ 22.75 శాతం కానుంది. డీఏ మంజూరు చేసిన

తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : 3వ తేదీన జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం గావించాలని జిల్లా కలెక్టరు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, జి.వి.ఎం.సి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ లతో కలిసి జిల్లా అధికారులతో ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుపై కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ హిల్ నెం 4 పై శంఖుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు గావించాలని వి.ఎం .ఆర్ .డి.ఎ., అధికారులను ఆదేశించారు. శంఖుస్థాపన ఫలకాన్ని సిద్ధం గావించాలని, ఎల్ ఇ డి

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..

ఢిల్లీ: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలకు గానూ రూ.1.87 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాది ఏప్రిల్‌లో రూ.1.68 లక్షల కోట్లతో పోలిస్తే వసూళ్లు 12 శాతం మేర వృద్ధి నమోదైంది. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ స్థాయిలో వసూళ్లు నమోదు కావడం ఇదే తొలిసారి. ఏప్రిల్ నెలకు గానూ రూ.1,87,035 కోట్లు వసూలు అవ్వగా.. అందులో సీజీఎస్టీ కింద రూ.38,440 కోట్లు, ఎస్‌జీఎస్టీ కింద రూ.47,412 కోట్లు, రూ.89,158 కోట్ల మేర ఐజీఎస్టీ (రూ.34,972 కోట్ల దిగుమతైన వస్తువుల మీద), సెస్సు కింద రూ.12,025 కోట్లు వసూలైనట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2022-23 మొత్తం ఆర్థిక సంవత్సరానికి గానూ

తరువాయి 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో 3 రోజులు వడగళ్లతో కూడిన భారీ వర్షాలు

హైదరాబాద్, (విజయభాను న్యూస్) :తెలుగు రాష్ట్రాల్లో రానున్న 3 రోజులు వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఓ ప్రకటనలో పేర్కొంది. పశ్చిమ విదర్భ నుంచి మరత్వాడా, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక మీదుగా దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక వరకు సగటు సముద్రమట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తున ద్రోణి అనిశ్చితి కొనసాగుతోందని వాతావరణ శాఖ వివరించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కేరళ, దక్షిణ కర్ణాటక రాష్ట్రాల్లో ఉరుములు, వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, హరియాణా, మధ్యప్రదేశ్‌లోనూ భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది.

## తుని రైలు దగ్ధం కేసు కొట్టివేత

### విచారణ సరిగ్గా జరపని ముగ్గురుపై చర్యలు

### తీర్పును వెల్లడించిన విజయవాడ రైల్వే కోర్టు

#### సరైన ఆధారాలు లేకపోవడంతో అక్రమ కేసుగా పరిగణించిన కోర్టు



కాకినాడ, (విజయభాను న్యూస్) : ఏడేళ్ల క్రితం సంచలనం సృష్టించిన తుని రైలు దగ్ధం కేసును కొట్టివేస్తూ విజయవాడ రైల్వే కోర్టు తీర్పులు వెల్లడించింది.కాపు ఉద్యమం సందర్భంగా రత్నాచల్ ఎక్స్ ప్రెస్ ను దగ్ధం చేసిన కేసులో నిందితులకు ఊరట లభించింది. కాపు ఉద్యమం సందర్భంగా

తరువాయి 2లో..




# పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ కు తోడుగా ఉన్న వ్యక్తి వై వి సుబ్బారెడ్డి

- 2024లో వైవి సుబ్బారెడ్డి సారాధ్యంలో విశాఖలో అన్ని సీట్లు గెలవాలి
- విశాఖ ఉత్తరంలో ఘనంగా వై.వి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు.
- పేద ప్రజలకు చీరలు పంపిణీ చేసిన కె.కె రాజు
- వానప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



సీతమ్మధార/మురళీనగర్ (విజయభాను న్యూస్) : విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్,టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా

ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను కట్ చేసి ,పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి వై.యస్ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉంటూ పార్టీ అధికారంలోకి రావటానికి తన వంతు కృషి చేసినటువంటి వై.వి సుబ్బారెడ్డి కి పుట్టినరోజు సందర్భంగా మన ఉత్తర నియోజకవర్గం తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఆయన ఆధ్వర్యంలో 2024 ఎన్నికలలో మన విశాఖ జిల్లాలో అన్ని నియోజకర్గాల్లోనూ మన పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని కేకే రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,

డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్,అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్,బర్కత్ అలి,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతిశ్రీనివాస్,పెద్దిశెట్టి ఉషశ్రీ,కంటిపాము కామేశ్వరి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,చల్లా రజిని,కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు నీలి రవి,గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,పీలా వెంకటలక్ష్మీ,కె.పి రత్నాకర్,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా,రాష్ట్ర సీనియర్ నాయకులు కిరణ్ రాజు,పేడాడ రమణి కుమారి,యువజన విభాగం నాయకులు యం.సునీల్,రాష్ట్ర డైరెక్టర్లు,జేసీఏస్ మండల కన్వీనర్లు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు &సభ్యులు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు, మహిలు తదితరులు పాల్గొన్నారు.

**వానప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసిన కె.కె రాజు.....**

విశాఖ,అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్,టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు పరిధిలో పట్టాభిరెడ్డి తోట వద్దనున్న వానప్రస్థ వృద్ధాశ్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు అన్న సమారాదన కార్యక్రమం



జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,రెయ్యి వెంకట రమణ,48వార్డు ఇంచార్జ్ నీలి రవి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రామికుల జీవితాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన మేడే

- కేజీహెచ్ సూపరిండెంట్ అశోక్ కుమార్

- మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

మహారాణిపేట (విజయభాను): శ్రామికుల జీవితాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన పర్వ దినం మే డే అని కేజీహెచ్ సూపరిండెంట్ అశోక్ కుమార్ అన్నారు.ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జేడీ నాయుడు ఆధ్వర్యంలో కింగ్ జార్జ్ హాస్పటల్ లో మే డే ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మేడే పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సి.ఎస్.ఆర్. బిల్డింగ్ లో సభ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరిండెంట్ అశోక్ కుమార్ , యూనియన్ గౌరవ అధ్యక్షులు జెవి సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేజీహెచ్ సూపరిండెంట్ అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఏకం కావాలన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న యూనియన్ నాయకుల అంకిత భావాన్ని కొనియాడారు. కార్మికుల సమస్యలను నిరంతరం దగ్గరుండి చూస్తూ, వారికి వెన్నంటే ఉంటూ వారి హక్కులను కాపాడే సంఘం లో వుంటున్నందుకు కార్మికులను అభినందించారు. కార్మికులకు తన పూర్తి సహాయ సహకారాలు వుంటాయని భరోసా ఇచ్చారు.యూనియన్ గౌరవ అధ్యక్షులు జెవి






సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మేడే అంటే కార్మికుల సమస్యలపై ప్రశ్నించే తత్వం పోరాట పటిమను రగిలించే రోజని అన్నారు. నేడు కార్పోరేట్ ప్రభుత్వాల వలన మల్లి ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటాలు చేయ్యాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రపంచంలో ఎన్ని మార్పులు వచ్చినా ఎంత అభివృద్ధి చెందినా కార్మీకులు,కర్షకులు,వృత్తిదారులు లేని సమాజాన్నిఎవరు ఊహించలేరన్నారు.కార్మికుల హక్కులు కాపాడటంలో ఏ ఐ టీ యూ సీ అనుబంధ సంస్థలు కట్టుబడి ఉన్నాయని ప్రస్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సహాయ సంచాలకులు చిట్టూరి శ్రీనివాస్ కుమార్ , కృష్ణా కన్స్ట్రక్షన్ ఇన్చార్జి మద్దాల రామసుబ్బారావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి జెడి నాయుడు, ఏఆర్ఎంఓ పి అరుణాదేవి , శంకర్ రావు , యూనియన్ గౌరవ సలహాదారులు పైడి రాజు, కేజీహెచ్ కమిటీ సభ్యులు రాజేశ్వరి అప్పలరాజు మంగమ్మ రాము వినోద్ కుమార్ గణేష్ కుమారి నూకరాజు సాయి మరియు 300 మంది కేజీహెచ్ కాంట్రాక్ట్ శానిటేషన్ మరియు సెక్యూరిటీ కార్మికులు సభలో పాల్గొన్నారు.

# మధురవాడ చలివేంద్రం ఏర్పాటు

మధురవాడ (విజయభాను న్యూస్) : పౌర సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు, కామ్రేడ్ నాగోతి సింగన్న జ్ఞాపకార్థం సంఘ అధ్యక్షులు నాగోతి సూర్య ప్రకాష్ చలివేంద్రాన్ని సోమవారం జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు చంద్రంపాలేం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ముఖ్య అతిథి ఎల్.ఎస్ నాయుడు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రయాణికులకు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చల్లని మజ్జిగ సరఫరా చేస్తున్నామని, గత కొంత కాలంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేశామని, ఇదే విధంగా ప్రతి సంవత్సరం కూడా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, బెల్లపు పాపారావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, ఎన్ బాబ్జి, బ్రిక్స్ శ్రీనివాస్, టి.మోహన్ రావు, కాకి నాగేశ్వరరావు, ఆశాజ్యోతి, టి. ఆషా స్వరూప్, బి సతీష్, డా బి.యన్ రావు తదితరులు పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి**

# తుని రైలు దగ్ధం కేసు కొట్టివేత

ఛలో తునిలో తూర్పు గోదావరి జిల్లా తుని వద్ద జరిగిన రైలు దహనం ఘటనలో రైల్వే పోలీసులు అప్పట్లోనే కేసు నమోదు చేశారు.2016 జనవరి 31న కాపు రిజర్వేషన్ల ఉద్యమంలో భాగంగా కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో తునిలో భారీ బహిరంగ సభకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తుని సభకు తరలివచ్చిన ఆందోళనకారులు రత్నాచల్ ఎక్స్ ప్రెస్ ను దగ్ధం చేశారు. దీంతో సభకు పిలుపునిచ్చిన ముద్రగడ పద్మనాభంతో పాటు 41మందిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై రైల్వే చట్టంలోని 146,147,153,174 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.ఆ కేసు ను నేడు కొట్టివేస్తూ విజయవాడ రైల్వే కోర్టు నిర్ణయం తీసుకుంది.ఈ కేసులో రైల్వే పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించి దర్యాప్తు చేపట్టలేదని రైల్వే కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలి

వెల్లడి. ఎయిర్‌పోర్టులలో విదేశాల నుంచి వచ్చేవారికి టెస్టులు చేస్తున్నామని తెలిపిన అధికారులు. ఆక్సిజన్ యూనిట్లు, పైపులైన్లు, మాస్కులు, మందులు, పీపీఈ కిట్లు ఇవన్నీ కూడా సరిపడా ఉన్నాయని వెల్లడి. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలి: సీఎం. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత ఏప్రిల్ 6 నుంచి 28 వరకూ 20,25,903 మందికి సేవలు. 10,032 గ్రామాల్లో వైద్య సేవలు అందించిన ఫ్యామిలీ డాక్టర్. ఫ్యామిలీ డాక్టర్ వచ్చేముందు ఎప్పుడు వస్తున్నారన్న దానిపై ముందుగానే తేదీలు ఇవ్వాలి.

ఆ తేదీలను ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా గ్రామాల్లో ప్రజలకు తెలిపేలా చేయాలి. దీనివల్ల వారు ఫ్యామిలీ డాక్టర్ వద్దకు వచ్చి వైద్యం పొందుతారు. అలాగే క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయాలి.

ఎవరికి సమస్య ఉన్నా వారికి వెంటనే పరీక్షలు చేయించాలి. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వాలి. సీహెచ్‌సీలలో వారికిచ్చిన వైద్య పరికరాలను వినియోగిస్తున్నారా ? లేదా ? అన్నది సమీక్ష చేయాలి.

అందుబాటులోని బోధనాసుపత్రుల్లో వారికి శిక్షణ ఇప్పించాలి. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీలలో నాడు - నేడు పనులపై సీఎం సమీక్ష.

కొత్త మెడికల్ కాలేజీల కారణంగా 2100 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయన్న అధికారులు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 2185 మెడికల్ సీట్లకు ఇవి అదనం అని తెలిపిన అధికారులు ఈ విద్యాసంవత్సంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల కాలేజీల్లో తరగతులు ప్రారంభిస్తున్నామన్న అధికారులు. తద్వారా 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపిన అధికారులు. 2024 - 25 విద్యా సంవత్సరంలో మరో 350 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయన్న అధికారులు.

# ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

స్క్రీన్, ఇంటర్నెట్ ఏర్పాట్లును గావించాలని ఎన్ ఐ సి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరుతున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు సిటింగ్, ప్రజెంటేషన్ ఏర్పాట్లును గావించాలన్నారు. విధ్యుత్తు అంతరాయము లేకుండా అవసరమైన జనరేటర్లు, ఏర్పాటు గావించాలన్నారు. వాహనాలకు పార్కింగ్ ఏరియాను సిద్ధం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద నిబంధనల ప్రకారము అవసరమైన ఏర్పాట్లు గావించాలన్నారు. అంబులెన్స్ ను, అసరమైన వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు గావించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్ డి ఓ హూసేన్ సాహెబ్, వి.ఎం.ఆర్.డి.ఎ., జిల్లా వైద్యాధికారి, రవాణా శాఖ అధికారులు, ఎ .పి.ఇ.పి.డి.సి.ఎల్ ఇంజనీర్లు, ఎస్.ఇ. ఆర్ అండ్ బి తదితరులు హాజరయ్యారు.

## విడాకులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే.. ఆర్టికల్ 142ను ఉపయోగించి.. తన తాజా ఆదేశాల్లో ఆ అంశాల్ని పక్కన పెట్టింది సుప్రీంకోర్టు. ఫ్యామిలీ కోర్టులకు వెళ్లమని సూచించడానికి బదులుగా.. వెంటనే విడాకులను మంజూరు చేయొచ్చని అభిప్రాయపడింది. "ఆర్థికల్ 142 అనేది ప్రాథమిక హక్కులకు వెలుగు రేఖ లాంటిదని సుప్రీం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. తద్వారా పూర్తిస్థాయి న్యాయం.. అదీ ఎలాంటి వాయిదాలు వేయకుండా ఈ కోర్టు(సుప్రీం కోర్టు తనను తాను ఉద్దేశించి..) అందిస్తుంద"ని తెలిపింది.

ఏడేళ్ల కిందటినాటి ఈ కేసు.. సుప్రీం కోర్టులో అప్పటి డివిజన్ బెంచ్ న్యాయమూర్తులైన జస్టిస్ కీర్తి సింగ్, జస్టిస్ ఆర్ భానుమతి(ఇద్దరూ రిటైర్ అయ్యారు) రాజ్యాంగ ధర్మాసనానికి బదలీ చేశారు. సుదీర్ఘ వాదనలు విన్న రాజ్యాంగ ధర్మాసనం.. కిందటి ఏడాది సెప్టెంబర్ చివర్లోనే వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. చివరికి ఇవాళ (మే 1, 2023)న సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస? సంజయ్ కిషన్ కౌల్, జస్టిస? సంజీవ్ ఖన్నా, జస్టిస? ఏఎస్ ఓకా, జస్టిస? విక్రమ్ నాథ్, జస్టిస్ జేకే మహేశ్వరిలు ఉన్నారు. ఇలాంటి సందర్భాల్లో.. భరణం చెల్లింపు, పిల్లల హక్కులకు సంబంధించి ఈక్విటీలను ఎలా బ్యాలెన్స్ చేయాలో కూడా బెంచ్ వివరించింది.ఔ

# జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..

రూ.18.10 లక్షల కోట్లు వసూలయ్యాయని, అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 22 శాతం అధికమని కేంద్రం తెలిపింది. రికార్డు స్థాయిలో జిఎస్టీ వసూళ్లు కావడం దేశ ఆర్థిక వ్యవస్థకు శుభవార్తగా ప్రధాన మంత్రి మోదీ ట్విట్టర్ ద్వారా ట్వీట్ చేశారు. పిఐబి ప్రకటనను ట్విట్టర్‌లో కోడ్ చేస్తూ తక్కువ పన్ను రేట్లు ఉన్నప్పటికీ...జిఎస్టీ వసూళ్లు పెరగడం విజయానికి సంకేతమని పేర్కొన్నారు.

ఏపీ 6.. తెలంగాణ 13 శాతం వృద్ధి

తెలుగు రాష్ట్రాల జీఎస్టీ వసూళ్లు కూడా స్వల్పంగా పెరిగాయి. గతేడాది ఏప్రిల్‌లో రూ.4067 కోట్ల వసూళ్లు సాధించిన ఆంధ్రప్రదేశ్.. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.4329 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే వసూళ్లు 6 శాతం మేర పెరిగాయి. జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ 13 శాతం వృద్ధిని నమోదు చేసింది. గతేడాది రూ.4,955 కోట్లు సాధించగా.. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.5,622 కోట్ల మేర జీఎస్టీ వసూళ్లు నమోదు చేసింది.

మోదీ సంతోషం: రికార్డు స్థాయిలో జిఎస్టీ వసూళ్లు కావడం దేశ ఆర్థిక వ్యవస్థకు శుభవార్త అని ప్రధాన మంత్రి మోదీ ట్వీట్ చేశారు. పీఐబీ ప్రకటనను ట్విటరోలో కోట్ చేస్తూ తక్కువ పన్ను రేట్లు ఉన్నప్పటికీ... ఈ స్థాయిలో పన్ను వసూళ్లు పెరగడం విజయానికి సంకేతంగా అభివర్ణించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు విడుదల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కొయ్యూరులో ఘనంగా మేడే వేడుకలు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండల కేంద్రంలో సోమవారం మేడేను పురస్కరించుకొని అంగన్వాడీ లీడర్స్ అధ్యక్ష, కార్యదర్శి ఎల్.ముత్యాలమ్మ, జి.అచ్చియమ్మల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మికులరా ఐక్యం కావాలి, ఎర్రజెండా వర్ధిల్లారి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు హక్కులు, చట్టాలు కాపాడాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులు, రైతులు ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కులాలు, మతాలు, పేరు కార్మికులు మధ్య ఘర్షణలు సృష్టిస్తుందని, ప్రభుత్వ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటీకరించడం, లీజులకు ఇవ్వడం, కార్పొరే షన్ అధిపతి అయిన అంబానీ ఆదాని వంటి వారికి ప్రజల ఆస్తులను కాలుచౌకగా అమ్మేస్తు న్నారన్నారు. కార్మికుల హక్కులను చట్టాలను కాపాడు కోవాలంటే పోరాటం చేయక తప్పదని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విఒఎ నాయకులు మల్లేశ్వరరావు, దొడ్డవరం విఒఎ, సిఎంపి మండల కమిటీ సభ్యులు నర్సి జయలక్ష్మీ, జనసేన బుజ్జిబాబ, కాకర చిన్నారావు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే (కార్మికుల దినోత్సవం) వేడుకలు లంకెలపాలెం బ్రిడ్జి వద్ద ఘనంగా జరిగాయి ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి నియోజక వర్గం ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి విచ్చేసి టిఎన్టియుసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.

ఈ కార్యక్రమములో రాష్ట్ర టిఎన్టియుసి ఉప అధ్యక్షులు మాసవరపు అప్పలనాయుడు, స్థానిక జీవీఎంసీకార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావ , అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు రొంగలి గోపాలకృష్ణ మరియు జిల్లా ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్లి శ్రీనివాస రావు, టి ఎన్ టి యు సి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కరణం గణేష్ పరవాడ మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కు నాయుడు, పైల శ్రీరామమూర్తి, సన్యాసిరావు, సన్యాసిరావు,దాసరి రామారావు మరియు యూనియన్ నాయకులు మరియు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# స్పందన కార్యక్రమంలో 6 అర్జీలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీవిఎంసి భీమిలీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 9 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. వీటిలోపట్టణ ప్రణాళిక విభాగంనకు- 1, ఇంజనీరింగ్ విభాగానికి - 1, యుసిడి విభాగంనకు-1, రెవెన్యూ విభాగానికి -3 వచ్చినట్లు చెప్పారు.తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

# దళిత పోరాట కథయే 1818 దీర్ఘ కవిత



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

రాజాం (విజయభాను న్యూస్) : 18 18 సంవత్సరంలో మహారాష్ట్రలోని దళితులు అప్పటి పీష్వాల మీద పోరాటం చేసి గెలిచిన కథయే '1818 దీర్ఘ కవిత' అని ప్రముఖ సాహితీవేత్త, రచయిత పిల్లా తిరుపతి రావు పలికారు. స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం జరిగిన రాజాం రచయితల వేదిక 99 వ సమావేశంలో పుప్పాల శ్రీరామ్ రచించిన '1818 దీర్ఘ కవిత - పరిశీలన' అనే అంశంపై తిరుపతి రావు గారు ముఖ్య ప్రసంగం చేశారు. ఆధిపత్య వర్గాలకు చెందిన పీష్వాలు తమను అణచివేస్తున్నందున దళితులు భీమానది ఒడ్డున గల కోరెగావ్ ప్రాంతంలో ఎదిరించి ఓడించిన కథ అని దీనిని 73 పుటల దీర్ఘ కవితగా శ్రీరామ్ రచించారని తిరుపతి రావు వివరించారు. ఇది ఒకే కథకు చెందిన పెద్ద కవిత అయినప్పటికీ కవితాత్మకంగా, ఆకర్షణీయంగా, చరిత్రకు అనుగుణంగా శ్రీరామ్ రచించారని ఆయన వివరించారు. ఈసందర్భంగా తిరుపతి రావును వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. సాహితీ వేత్త నల్ల రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేదిక నిర్వాహకుడు గార రంగనాథం, ఒమ్మి రమణమూర్తి, పెంకి దయానిధి నాయుడు, రాంబారికి రవితేజ, ఆల్తి మోహన్రావు, నేతెటి గణేశ్వర రావు,సమతం మహేశ్వరరావు, తురంగి విశ్వనాథం, రాజాపు శాంతారావు, పొట్నూరు కోటి బాబు, పొదిలాపు శ్రీనివాసరావు, కుదమ తిరుమలరావు, పడాల కవీశ్వర రావు, పెంకి చైతన్య కుమార్, అంబల్ల రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శీరపు రామలక్ష్మి కి అంతర్జాతీయ సేవా లెజెండ్ అవార్డ్




భీమునిపట్నం, విజయభాను న్యూస్ : వరాహ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్ట్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సేవా లెజెండ్ అవార్డ్ ప్రదానోత్సవం, సమావేశం విశాఖ పట్నం జిల్లా పరిషత్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తూ తమ సేవలను అందిస్తున్న 50 మందిని ఎంపిక చేసి వారుచేసిన సేవలకు గానూ గుర్తింపుగా 2023 సంవత్సరమునకు అవార్డు ప్రధానోత్సవం చేశారు. ఇందులో భాగంగా తగరపువలస 1,2 వార్డుల బిజెపి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ విపత్తు శాఖ అధ్యక్షులు శీరపు రామలక్ష్మి గత 7 సంవత్సరాలుగా చేస్తున్న సామజిక సేవలను గుర్తించి ఆమెను శాలువాతో సత్కరించి మహాత్మగాంధీ నేషనల్ అవార్డు మాజీ హై కోర్ట్ జడ్జి , స్టేట్ కన్స్యూమర్ కోర్ట్ జడ్జి సూర్య భాస్కరం బి. చంద్రకుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఈ అవార్డు తన బాధ్యతను గుర్తు చేస్తుందని ముమ్మందు మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చెయ్యడానికి దోహద పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జేఈఈ అడ్వాన్స్ డ్ కు అర్హత సాధించిన 14000 మంది అన్ అకాడమీ విద్యార్థులు

విశాఖపట్నం (విజయభాను న్యూస్): జేఈఈ అర్హత పరీక్షల్లో అన్ ఆకాడమీలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ పాఠాలు నేర్చుకున్న దాదాపు 14000 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్, 2023 పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించారు. తద్వారా అడ్వాన్స్ డ్ పరీక్షకు అర్హత సాధించారనీ ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఆన్ అకాడమీ ద్వారా పాఠాలు నేర్చుకుని ఇషాన్ ఖండేవాల్ (ఆల్ ఇండియా ర్యాంకు 11), దేషాంక్ ప్రతాప్ సింగ్ (ఆలిండియా ర్యాంకు 12), నిపున్ గోయల్ (ఆలిండియా ర్యాంకు 13) ఉన్నారన్నారు. దాదాపు 150కి పైగా విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించారనీ, 120 మందికి పైగా విద్యార్థులు 99.9 శాతానికి పైగా మార్కులు సాధించా రన్నారు. టాప్ 10లో 5గురు విద్యార్థులు, 99 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 1450 మందికి పైనే టాప్ 1000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 91 మంది ఉన్నారన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 35వ వార్డు, రామకృష్ణ జంక్షన్ వద్ద విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మరియు తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి జన్మదినం శుభ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, అలుపనకనకారెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగినది.

తదుపరి బారికేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు, పేదలకు, కర్బూజ పండు, మజ్జిగ ప్యాకెట్ పంచడం జరిగినది.

ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి బోయిన మూర్తి,207 కన్వీనర్, రంగాల రవికుమార్,209 కన్వీనర్, వార్డ్ మహిళా ప్రెసిడెంట్, బత్తుల రాము, కే,గంగాధర్, గండిబోయిన రమణ, వార్డ్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్, మహమ్మద్ అలీ, కనకమ్మ, వినోద్, అబీద, కనక మహాలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ డిఎస్పి గా సత్యనారాయణ భాధ్యతలు స్వీకరణ



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లిజిల్లా పరవాడ మండలం సబ్ డివిజన్ డిఎస్పిగా కెవి సత్య నారాయణ శనివారం భాధ్యతలు స్వీకరిం చారు. ఈయన ఇదివరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా దిశ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పిగా,జంగారెడ్డి గూడెం ఇంచార్జి డిఎస్పిగా పని చేసారు. ఇప్పుడు జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పరవాడ డిఎస్పిగా బదిలీ అయ్యారు.నూతన డిఎస్పికి పరవాడ సిఐ పెదిరెడ్డ ఈశ్వర్రావు ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన డిఎస్పి సత్యనారాయణ తెలిపారు.



ఘనంగా పివిజి రాజు 99వ జయంతి ఉత్సవం

# గ్రామ అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యం

## ఘనంగా శ్రీ మాధవ యువజన సమాజం 77వ వార్షికోత్సవం



మాధవధార (విజయభాను న్యూస్) : గ్రామ అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని 1946 లో స్థాపించిన శ్రీ మాధవ యువజన సమాజం 77వ వార్షికోత్స వంలో పాల్గొన్నా ముఖ్యఅతిధులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక భరద్వాజ కళాక్షేత్రంలో శ్రీ మాధవ యువజన సమాజం హడక్ కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్,50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ సభాధ్యక్షత వహించారు. హడ క్ కమిటీ కన్వీనర్ సనపల రామ్ గోపాల్ రావు, ఉప కన్వీనర్ పప్పల రామచంద్రరావు మాట్లాడుతూ మాధవ యువజన సమాజం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. సమాజ నూతన భవన నిర్మాణానికి దాతలు విరాళాలు ఇవ్వాల్సిందిగా కోరారు.

అనంతరం క్రీడాకారు లకు బహు మతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా వైద్యాధికారి పేడాడ జగదీష్, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, వైకాపా నాయకులు సనపల చంద్రమౌళి, పేడాడ రమణికుమారి, సమాజం విరాళాధాత ఉగాది శ్యామల, కాంట్రాక్టర్ మూల మోహన్, ఆర్ అండ్ బి ఏ ఈ సనపల సురేష్, హడక్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు అండగా జనసేన పార్టీ

## - నాదేండ్ల మనోహర్



ములగాడ (విజయభాను న్యూస్) : కార్మికుల హక్కుల కోసం జనసేన పార్టీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురం ప్రాంతంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు భవన నిర్మాణం కార్మికులు వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువెళ్లారు. భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రంమలో జనసేన నాయకులు కోన తాతారావు,కర్ణంరెడ్డి కనకారావు,అంగ దుర్గా ప్రశాంతి

భావన నిర్మాణ కార్మికుల యూనియన్ నాయకులు అద్దాల రాము, సింహాచలం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సమిష్టితత్వంతో ముందుకు సాగాలి

కొన్ని దేశాల్లో జనాభా పెరిగింది. కొన్ని దేశాల్లో జన సంఖ్య తగ్గుముఖం పట్టింది. వృద్ధుల సంఖ్య పెరిగి, యువ జనాభా తగ్గడం కూడా ఆందోళన కలిగించే విషయమే. తక్కువ భూభాగం కలిగి ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధిని సాధించలేవు. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలూ కల్పించడం కష్టం. ఈ కారణంగానే చాలా దేశాలు వెనకబడే ఉంటున్నాయి.

వాస్తవ పరిస్థితులను ప్రభుత్వాలు, ప్రజలు అర్థం చేసుకోవాలి. జనాభాను తగ్గించుకుని, పేదరికాన్ని పారదోలాలి. లింగ వివక్షతను రూపు మాపి, సమానత్వాన్ని, మానవత్వాన్ని మెరుగు పరచి మానవ హక్కులను కాపాడాలి. 1989లో యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యు.ఎన్.డి.పి) నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలంటే ప్రభుత్వాల్లో కదలిక రావాలి. 800 కోట్లకు చేరువలోనున్న ప్రపంచ జనాభాకు అన్ని వసతులు సమకూర్చవలసిన బాధ్యత వాటిపై ఎంతైనా ఉంది.

ఇప్పటికే అడవులను, పచ్చని భూములను ధ్వంసం చేసి, పర్యావరణాన్ని నాశనం చేసేశారు. దాని ఫలితాలను ప్రజలు చవిచూస్తున్నారు. సరైన వసతి లేదు. ఆహార భద్రత లేదు. విద్యా వైద్య సదుపాయాలు గగన కుసుమంలా మారాయి. ఆధునిక ప్రపంచంలో చాలా గ్రామాల్లో తాగునీరు లేక వ్యాధుల బారిన పడుతున్నారు. నగరాలన్నీ మురికి కూపాలుగా మారిపోతున్నాయి. కుటుంబ పోషణార్థం బాలలు వెట్టిచాకిరీ వైపు పయనిస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థ పురుడు పోసుకోవడానికి ఆర్థిక లేమి కారణమౌతున్నది. విద్యా సౌకర్యాలు లేక, పట్టించుకునే వారు కరువై వీధి బాలలుగా మారే వారి సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో పెరిగే అవకాశముంది.

జనాభా పెరుగుదల వలన కలిగే దుష్పరిణామాలను అవగతం చేసుకున్న ఐక్యరాజ్యసమితి దశాబ్దాల క్రితమే కార్యాచరణ ప్రారంభించింది. పలు ప్రపంచ దేశాలు సైతం చేతనైన ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా, ప్రపంచ ప్రజల, ప్రభుత్వాల ఆలోచనా విధానంలో మార్పు రాకపోతే ఫలితం శూన్యం. కాబట్టి జనాభా పెరుగుదల వలన కలిగే విపత్కర పరిణామాలపై ప్రజల్లో నిరంతర చైతన్యం కలిగించాలి.

చైనా జనాభా కొద్ది దశాబ్దాల్లో గణనీయంగా తగ్గే అవకాశాలున్నాయి. జనాభాలో వృద్ధుల శాతం పెరుగుతుండటంతో చైనా వన్ చైల్డ్ విధానానికి వీడ్కోలు చెప్పింది. ఇద్దరు పిల్లలను కనేందుకు జంటలకు అనుమతి ఇచ్చింది. ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరాన్‌లో జనాభా విస్ఫోటనం జరిగింది. కాని ప్రస్తుతం జనాభా తగ్గుముఖం పడుతున్నది. ఇటలీ జనాభా తరిగిపోయి, వృద్ధులు పెరిగిపోతున్నారు. జపాన్ జనాభాలో సగం మంది వృద్ధులు వుండే అవకాశాలున్నాయి. భారత జనాభా చైనాను అధిగమిస్తుందని ఒక అంచనా. జన విస్ఫోటనం మధ్య మానవాళి ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆహార, ఆవాస, తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో ప్రపంచమంతా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రపంచ దేశాలన్నీ నిర్దిష్టమైన ప్రణాళిక, కార్యాచరణతో సమిష్టితత్వంతో ముందుకు సాగాలి.

## హర్బర్ సబ్ డివిజన్ ఏసీపీ గా బీ.మొసెస్ పాల్ పదవి బాధ్యతలు స్వీకరణ



విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): హార్బర్ సబ్ డివిజన్ ఏసీపీ గా బీ .మొసెస్ పాల్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఏసీపీ శిరీష పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ నెల్లూరుకు బదిలీపై వెళ్లారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మొసెస్ పాల్ 1991 బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్. ఈయన స్వస్థలం నెల్లూరు జిల్లా కావలి. మొదట ఎస్ ఐ గా ప్రకాశం జిల్లాలో పలు స్టేషన్లలో పని చేశారు. 2002లో గుంటూరు జిల్లాలోకి ప్రవేశించారు. అక్కడ ఎస్ ఐ,సీఐ, డి ఎస్ పి గా పలు హొదాల్లో, పలు ప్రాంతాల్లో పనిచేసి కీలకమైన కేసులు దర్యాప్తు చేశారు. అందులో పలు కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షగా పడింది.సీ ఐ డి నందు 4 సంవత్సరాలు పనిచేశారు. ప్రస్తుతం గుంటూరు నేర విభాగం నుంచి బదిలీపై వచ్చారు. విశాఖపట్నం సిటీ పై అవగాహన తెచ్చుకొని కమిషనర్ ఆఫ్ పోలీస్ త్రివిక్రమ్ వర్మ ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్ ను సక్రమంలో అమలు అయ్యేటట్టు, రౌడీ షీటర్లు, గంజాయి మొదలైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడకుండా సిబ్బందితో సమన్వయంతో పని చేస్తా అని తెలిపారు. ఈ సందర్భంగా హార్బర్ సబ్ డివిజన్ సీఐ లు 1 టౌన్, హార్బర్, న్యూ పోర్ట్ , మల్కాపురం లు మరియు ఎస్సైలు ఆయనను కలిసి అభినందించారు ఇప్పటివరకు ఏసీపీ గా పనిచేసిన శిరీష కి అభినందనలు తెలిపినారు.

## 14వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖ 14వ వార్డు సీతమ్మధార ఏ ఎస్ ఆర్ పార్క్ దగ్గర నివాసాల లో గల లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని 14 వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతి నెల ఒకటో తేదీన సూర్యడు ఉదయించక ముందే అవ్వ తాత ల ముఖంలో చిరునవ్వులు చిందించాలనే సంకల్పంతో ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ తో పెన్షన్ పంపిన విధానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ తీసుకోవడానికి వృద్ధులు అనేక నరకయాతన అనుభవించే వారిని పేన్షన్ ఏ రోజు ఇస్తారో ఎక్కడ ఇస్తారో తెలియని పరిస్థితిలో అవ్వ తాతలు అనేక బాధలు పడేవారిని కానీ నేడు అటువంటి బాధలు లేకుండా వాలంటరీ లు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం ద్వారా అవ్వా,తాతలు చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు పి. ప్రవీణ్, భోగేశ్వర రావు, మరియు గృహ సారథులు, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ భూమి మాది– శ్రీ రామలింగేశ్వర చారిటబుల్ ట్రస్ట్




మధురవాడ (విజయభాను న్యూస్) : మధురవాడ ప్రాంతంలో విలువైన భూములు కబ్జాలకు గురి కావడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలోనే మహావిశాఖ 8 వార్డు పరిధి మిథిలాపురి ఉడా కాలనీ శివాలయం సమీపంలో సుమారు 1300 గజాల భూమిని శ్రీ రామలింగేశ్వర చారిటబుల్ ట్రస్ట్ కు 2003 లో ఉడా అందించిందని ఇప్పుడు ఆ భూమి కబ్జాకి గురవుతుందని సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ట్రస్ట్ సభ్యులు తెలిపారు. లిఖితపూర్వకంగా ఉడా 2003లో ఈ స్థలాన్ని కళ్యాణ మండపం నిర్మాణం కొరకు ఇతర అవసరాల కోసం అధికారికంగా తమకు కేటాయించారని కానీ ఆదివారం ఈ స్థలం తనది అంటూ ఒక వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ట్రస్ట్ సభ్యులు ఆరోపించారు. మాకు కేటాయించిన స్థలంలో ఇప్పటికే అనేక రకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కానీ విలువైన ఈ భూమిని కాజేసేందుకు కొందరు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

ఇదే విషయమై స్థానిక కార్పొరేటర్ లోడగల అప్పారావు దృష్టికి తీసుకెళ్లగా దీనిపైన పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ధనుంజయ్ రావు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## సిబిసిటి పరిజ్ఞానంపై గీతం దంత కళాశాల వర్క్‌షాప్




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** తల మరియు మెడ ప్రాంతంలో తలెత్తే సమస్యలు, దంత వైద్య విధానంలో అవసరమైన డయాగ్నస్టిక్ పరిశీలనపై గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో కోన్ బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫి (సిబిసిటి) పై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. దంత కళాశాల ఓరల్ మెడిసిన్ మరియు రేడియాలజీ విభాగం నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌నకు దేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి వంద మందికి పైగా వైద్యులు హజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌ను జిమ్‌సర్ ఇఎన్‌టి విభాగం అధిపతి డాక్టర్ జి.యుగంధర్ ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఆగ్రాకు చెందిన 3డి ఇమేజింగ్ సెంటర్ నిపుణులు డాక్టర్ వైభవ్ గార్గ్, డాక్టర్ మయూరి గార్గ్ రిసోర్స్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. సిబిసిటి సాఫ్ట్ వేర్‌ల ఆధారంగా వైద్య పరీక్షలు, నిర్ధారణ ఏవిధంగా చేయవచ్చో వివరించారు. కార్యక్రమంలో గీతం వైద్యులు డాక్టర్ పి.సురేష్‌కుమార్, డాక్టర్ వై.పవన్‌కుమార్ పాల్గొని సిబిసిటి ప్రాధాన్యతను వివరించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న వైద్యలకు సర్టిఫికేట్‌లు అందజేశారు.

## శిలాఫలకాలకే పరిమితమైన తూరంగి అభివృద్ధి

*– చినుకు పడితే మునకే*

*– నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన పితాని*

కాకినాడ రూరల్ :తూరంగిలో సమస్యాత్మక ప్రదేశాలను పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులకు కావలసినచోట అభివృద్ధి చేసుకుపోతున్నారని మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము ఆరోపించారు. సోమవారం భారీ వర్షం రావడంతో గ్రామంలో కొన్ని ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ రవీంద్ర నగర్ పోస్ట్ ఆఫీస్ వీధిలో 11 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏడదైనా రోడ్డు పనులు చేపట్టలేదని అన్నారు. తూరంగి ప్రాంతంలో రవీంద్ర నగర్ పోస్ట్ ఆఫీస్ వీధి, సుమారు 7 లక్షల మీసాల చిన్నయ్య పేట వీధిలో రోడ్లు వేసేందుకు ఏడాదికిందట ఎమ్మెల్యే కురసాల కన్నబాబు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇప్పటికీ రోడ్లు పనులు ప్రారంభం కాలేదు అన్నారు.

## యానంలో కుండపోత వర్షం

### పలు ప్రాంతాలను పరిశీలించిన ఆర్ఎఒ. మునిస్వామి



యానం విజయ భాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం పరిధిలో సోమవారం ఉదయం నుండి ఎడతెడుపు లేకుండా జోరున వాన కురిసింది. యానంలో అధికంగా సోమవారం ఒక్కరోజు వర్షం పడటంతో ప్రధాన కూడలి జలదిగ్బంధ మయ్యాయి. దోబివారి వీధి,జిక్రియానగర్, పిల్లరాయి వీధి, విష్ణాలయం, సినిమా రోడ్డు వర్షానికి మునిగిపోయాయి. పల్లపు ప్రాంతా లను యానం ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, రెవెన్యూ అధికారులు పలు ప్రాంతాలను పరిశీలించారు. మునిగిపోయిన డ్రైనేజీలలోని చెత్త వెళ్లేందుకు మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## మన్ కీ బాద్ 100వ భాగం విజయవంతం

యానం , విజయ భాను : కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజకవర్గం ప్రధాని నరేంద్ర మోడీ దూరదర్శన్ ఎంతో ప్రజాదరణ పొందిన మన్కీ బాద్ కార్యక్రమంలో భాగంగా 100 వ ఎపిసోడ్ యానం భారతీయ జనతా పార్టీ ప్రెసిడెంట్ కనకాల రాజు ఆధ్వర్యంలో భాజపా నాయకులు కార్యకర్తలు ఈ ప్రోగ్రాం ఆసక్తితో టీవీలో వీక్షించారు. ప్రధాని వివిధ వర్గాలకు చెందిన, ప్రతిభావంతులైన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రసంగించిన ప్రసంగం ఎంతో ఆదరణ పొందింది, పలు సమస్యలపై ప్రధాని ఏ విధంగా స్పందించాలో యువత ఇచ్చిన పిలుపు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నట్లు, భాజపా యానం శాఖ ప్రెసిడెంట్ కనకాల రాజు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకులు

యానాం : యానాం లో మేడే సీఐటీయూ అద్వ్యరం లో ఘనంగా నిర్వహించారు యానం గాయత్రి రైస్ మిల్ సిఐటియు ఆధ్వర్యంలో మేడజెండా సీనియర్ నాయకులు దాసరి రాజు చేతులు మీదుగా జెండా ఆవిష్కరి చేశారు.అక్కడ నుండి బైకు ర్యాలీ గా యానాం స్టీల్ వరకు వచ్చి యానాం స్టీల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేసి అక్కడనుండి బైక్ ర్యాలీగా యానం పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సలాది నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జెండాను పెయ్యిల వెంకటేశ్వరరావు ఏగరవేశారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధిగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ హాజరయ్యి వారు మాట్లాడుతూ ఆనాడు కార్మిక హక్కులు కోసం ప్రాణాలు త్యాగం చేసి కొన్ని హక్కులు సాధించుకుంటే ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల యొక్క శ్రమను కార్పొరేట్లకు ధారాధత్వం చేయడం కోసం కార్మిక చట్టంలో మార్పు తీసుకొచ్చారు. 44 కార్మికు చట్టాలను 4 కోడ్ లుగా చట్టాలు తెచ్చి కార్మిక హక్కులు కాల రాస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులంతా మే డే స్ఫూర్తితో కార్మికులహక్కుల కోసం కోసం పోరాడాలని అన్నారు .యానంలో పరిశ్రమలు మూతపడి కార్మికులకు ఉపాధి కోల్పోయారని పాలకులకు మాత్రం పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యానం అధికారులు, పాలకులు యానంలో మూతబడిన పరిశ్రమ లన్నీ తెరిపించి యానాం పూర్వ వైభోగం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సలాది నాగేశ్వరరావు, పెయ్యిల వెంకటేశ్వరరావు, దాసరి పూర్ణమ రాజు, సబ్బతి రాంబాబు, కమిడి శ్రీను, ముగుండా శ్రీను, మాధవస్వామి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య భవన్ లో మేడే..

కాకినాడ : మే 1 : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మే డే కార్యక్రమం కె.వీరబాబు అధ్యక్షతన సోమవారం నాడు స్థానిక సుందరయ్య భవన్ లో జరిగింది. సీపీఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డి.శేషబాబ్జి, కె.ఎస్. శ్రీనివాస్, జి.బేబీరాణి, సిపిఎం నాయకులు పి.వీరబాబు, కె.సత్తిరాజు, టి.రాజా, సిహెచ్. రాజ్ కుమార్, పి.రామకృష్ణ, జె.ఎస్. కె.శ్రీనివాస్, జి.భూలక్ష్మి ఎం.జి.సూరిబాబు, ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేడు పుచ్చలపల్లి సుందరయ్య జన్మ దినం సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి డి.శేషబాబ్జి, జి.బేబీరాణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్, డి.శేషబాబ్జి లు మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి, కార్మిక హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదని, ప్రైవేటీకరణను వేగవంతం చేస్తోందని విమర్శించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులంతా పోరాడాలని పిలుపు నిచ్చారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మతం పేరు తో దేశ ప్రజల మధ్య చీలికలు తీసుకుని వస్తోందని విమర్శించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా ప్రభుత్వం ప్రజలపై పెను భారాలను మోపుతున్నారని వారు విమర్శించారు. కార్మికులు, అట్టడుగు వర్గాల ప్రజల ఉన్నతి కోసం పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితాంతం కృషి చేసారని అన్నారు. సుందరయ్య ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుని పోవాలని కోరారు.

## డయల్ యువర్ సీపీ కి విశేష స్పందన

### – ఫిర్యాది దారులతో నేరుగా మాట్లాడిన సిపి త్రివిక్రమ వర్మ




విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్) :నగర పోలీస్ కమిషనర్ డా.సి.యం.త్రివిక్రమ వర్మ ఐపిఎస్., వారు డయల్ యువర్ సి.పి కార్యక్రమాన్ని సోమవారం కమిషనరేట్ నందు నిర్వహించడం జరిగినది. ప్రతి నెల 01 మరియు 15వ తేదీలలో ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ 0891-2523408 నంబరు ద్వారా అందుబాటులో ఉండి 16 మంది కాలర్స్ తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. కాలర్స్ ఇచ్చిన ఫిర్యాధులలో భూ వివాదాలు,భార్య భర్తల గొడవలు, సివిల్ కేసులు, వ్యాపారం కోసం నగదు ఇచ్చి మోసపోయిన వారు, నగర ట్రాఫిక్ సమస్యలు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి ఈ 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా మీ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.సి.యం.త్రివిక్రమ వర్మ ఐపీఎస్., కి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపి కి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్ తో కూడిన ఫిర్యాధులు ॥9493336633॥ నంబరుకు ఇవ్వవచ్చు, అలాగే ప్రతీ సోమవారం జరిగే ॥స్పందన॥ కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్ గారికి ఫిర్యాదులు ఇవ్వవచ్చు అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, డి.సి.పి-01 (ఎల్ & ఓ), డి.గంగాధరం, ఏ.డి.సి.పి (ఎస్.బి ), పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళ్లు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండల కార్యదర్శి ఇరువాడ దేముడు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం వైఎన్. పాకలు గ్రామంలో కామ్రేడ్ కీర్తిశేషులు సుర్ల కొండబాబు ద్వితీయ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. అలాగే రామరాజుపాలెం గ్రామంలో కీర్తిశేషులు కామ్రేడ్ సెగ్గే సత్యనారాయణ కుటుంబ సభ్యుల సమక్షంలో ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి దేముడు మాట్లాడుతూ దివంగత నేతలు ఇద్దరూ పార్టీకి సేవ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మృతు వీరుల త్యాగాలను సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ గుర్తుంచు కుంటుందని, మీ ఆశయ సాధన కోసం అహర్నిశలు పనిచేస్తామని తెలియజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఓలయ్య, వియ్యపు నాని, కుందేరి లోవరాజు, లోకారపు రాజు, కుటుంబ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరు వానలో మేడే ఉత్సవాలు..,



జోరువానలో మే డే జరుపుకుంటున్న కార్మికులు

అనంతగిరి, విజయభాను న్యూస్ : సోమవారం అనంతగిరి మండలంలో జోరు వానలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి అనంతగిరి మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షులు పి మంజుల ఆద్వ ర్యంలో నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు హజరు అయ్యారు ముందుగా సీఐటీయూ సీనియర్ నాయకురాలు సిహెచ్ కళావతి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ముఖ్య అతిథి జెడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ 1886లో అమెరికా షికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన చేస్తున్న కార్మికుల పై అమెరికా సైన్యం జరిపిన కాల్పుల్లో అనేక మంది మృతి చెందగా వేల మంది గాయ పడ్డారు వారి రక్తం నుంచి పుట్టిందే ఎర్రజెండా అని అన్నారు మేడే స్ఫూర్తితో కార్మి కులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ 2 కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నాని చెప్పి ఇప్పటికీ భర్తీ చెయలేదని తెలిపారు ఇపుడు బీజేపీ పార్టీ కేంద్ర మంత్రులు పకోడి అమ్మడం కూడా ఉద్యోగాలెనని అంటున్నారని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కూడా ఇచ్చి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బొర్ర గైడ్ యూనియన్ ఆధ్వర్యంలో బొర్ర కేవుస్ లో మేడే ఉత్సవాలు సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోమెల నాగులు టోకురు సర్పంచ్ కిల్లో మోస్య గెమ్మెల దేవన్న ఎలక్ట్రానికల్ యూనియన్ నాయకులు అప్పలస్వామి సత్యనారాయణ హాస్టల్ వర్కర్స్ యూనియన్ గుండు ఏపిఎండీసీ నాయకులు సాగర చిన్నారావు పాంగి రవిచంద్ర అంగన్వాడీ కార్యకర్తలు కుమ్మరి చిలకమ్మ శాంతి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు బొర్ర లో కిల్లో సోమెష్ రావుపల్లి నరసింహరాజు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో...

## టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు అంకోస ఫంక్షన్ హాల్ లో విశాఖపట్నం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు,29 వ వార్డు మాజీ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ లతో పాటు రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ , ద్రోణంరాజు శ్రీవాత్సవ లు విశిష్ట అతిథులు గా హాజ రయ్యారు.. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని సుబ్బారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు చాలా శుభదినం మన ఉత్తరాంధ్ర జిల్లాల రిజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు మనం చేసుకోవడం చాలా ఆనందదయాకమైన విషయం మరియు పేదలకు సేవా చేయాలనే ధృక్పధం తో తన సొంత ఖర్చులతో పేద మధ్య తరగతి ప్రజలకి సేవా చేయాలనే సదుద్దేశం తో ఉచిత స్వర్గ రధం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం అని తెలియజేసారు... మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక మధ్య తరగతి కుటుంబం లో పుట్టిన నేను పేద ప్రజలకి సేవా చేయాలి అనే మనసుతో మన్యాల శ్రీనివాస్ సేవా సంఘం అనే ట్రస్ట్ ద్వారా ప్రజలందరికీ సేవా చేయాలని భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలియజేశారు.

ఇంతటి కార్య క్రమాన్ని తలపెట్టినటువంటి మన్యాల శ్రీనివాస్ ని పెద్దలు అందరు అభినందించారు.ఈ కార్యక్రమంలో 29 వ వార్డు ముఖ్య నాయకులు,కార్యకర్తలు, విశాఖపట్నం బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ జయంతి వేడుకలు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం రచయితల వేదికఆధ్వర్యం శ్రీ శ్రీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా నికేతన్ పాఠశాల ఆవరణంలో శ్రీ శ్రీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం రాజాం రచయితల వేదిక నిర్వాహకులు గార రంగనాథం మాట్లాడుతూ శ్రీ శ్రీ కవితలు సమాజ అభివృద్ధికి,కార్మిక కర్ష కులజీవితలే వస్తువులు గా తీసికొని రచించారు సమాజంలో చైతన్య తెచ్చేందుకు కవితలు ఎంతగానో ఉపయోగపడ్డాయని, రచనలు ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ప్రముఖ సాహితీవేత్త, రచయిత పిల్లా తిరుపతి రావు , సాహితీ వేత్త నల్ల రవికుమార్, ఒమ్మి రమణమూర్తి, పెంకి దయానిధి నాయుడు, రాంబారికి రవితేజ, ఆల్తి మోహన్రావు, నేతేటి గణేశ్వర రావు,సమతం మహేశ్వరరావు, తురంగి విశ్వనాథం, రాజాపు శాంతారావు, పొట్నూరు కోటి బాబు, పోదిలాపు శ్రీనివాసరావు, ఉల్లాకుల నీలకంటేశ్వర్ యాదవ్, కుదమ తిరుమలరావు, పడాల కవీశ్వర రావు, పెంకి చైతన్య కుమార్, అంబల్ల రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## షిప్ యార్డ్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



గాజువాక (విజయభాను న్యూస్): కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా షిప్ యార్డ్ వైస్సార్ టీయూసీ నాయకులు విశాఖ వైస్సార్ సీపీ కార్యాలయం లో సోమవారం ఆంధ్ర రాష్ట్ర పరిశ్రమలు,ఐ టి శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మే డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ షిప్ యార్డ్ లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా మంత్రి అమరనాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో కేంద్ర పెద్దలతో మాట్లాడి షిప్ యార్డ్ కు సరిపడేలా ఆర్డర్స్ ఇప్పించి కార్మిక సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి అమరనాథ్ ను కలిసినవారిలో షిప్ యార్డ్ వైస్సార్ టీయూసీ ప్రధాన కార్యదర్శి చంటిబాబు, మీసాల సత్యనారాయణ, కె నారాయణ రావు, సుధాకర్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# వై.వి.సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ



భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్,టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక అవంతీ క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డిఎల్డిఏ చైర్మన్ మరియు భీమిలి జడ్పిటిసి గాడు. వెంకటప్పుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ భీమిలి మండల ఎంపీపీ వాసు రాజు, నాలుగో వార్డ్ కార్పొరేటర్ డి కొండబాబు, కో ఆప్షన్ మెంబర్ కొప్పల. ప్రభావతి ఒకటవ వార్డ్ సీనియర్ నాయకులు అక్రమాని రామనాయుడు, మణిశంకర్ నాయుడు, అల్లిపిల్లి నర్సింగరావు, గుండాసు.మధు నాయుడు , కొప్పల రమేష్ , డింగిహరి కిరణ్ రెడ్డి, నమ్మి రామ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పధకాలు



పరవాడ, విజయభాను న్యూస్ : రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు వైకాపా ప్రభుత్వం అందిస్తుందని పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. సోమవారం కన్నూరు పంచాయతీ మామిడివానిపాలెం,కన్నూరు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుళాయి (జేజేఎం) సుమారు 55 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ కు ఎమ్మెల్యే అదీప్ రాజ్ గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.అనంతరం గడపగడపకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే అదీప్ రాజ్ గారు అన్నారు.గత మూడు సంవత్సరాలుగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు.కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కన్నూరు గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని పేర్కొన్నారు. నవరత్న పథకాలలో ఒక్కో కుటుంబానికి లక్ష నుండి ఆరు లక్షల వరకు కూడా లబ్ధి పొందిన ప్రజలు ఉన్నారంటే అతిశయోక్తి కాదని అన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు, అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూనే మరో ప్రక్క ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పేదలకు సొంత ఇంటి కలలు నిజం చేస్తున్నామని అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి,పిఎసిఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు,పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, గంతకోరు రవి, పరవాడ ఎంపీడీఓ హేమసుందరరావు,ఈఓఆర్ డ్షిపద్మజ,ఆర్ డబ్ల్యుఎస్ డిఇ విజయ లక్ష్మి,ఏపిఎం కనకమ్మ, పంచాయతీ కార్యదర్శిలు శైలజ , హౌసింగ్ ఏఇ రెడ్డి ,ఏపిఓ భాగ్య లత, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే ఉత్సవాలు



రాజాం (విజయభాను న్యూస్) : స్థానిక బస్టాండ్ ఆవరణంలో రాజా మోటార్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఏఐటీయూసీ జెండాను ఎగరవేశారు. మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బూరి తిరుపతిరావు, మజ్జి కృష్ణ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ ఏఐటీయూసీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు జరుపుకునే స్మారక దినం. ప్రజా శెలవుదినం. చాలా దేశాలలో మే దినం, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి.కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి సింగారపు కనకరాజు, రామారావు, కింజ రాపు జగన్మోహన్, జనార్ధన్ రావు, అనంతరం ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది మరియు సెక్యూరిటీ కార్డులు యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జండా ఆవిష్కరించారు. వీధివిక్రయదారులు ఆధ్వర్యంలో శ్రీనివాస థియేటర్ రోడ్లో ఏఐటీయూసీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వీధి విక్రయిదారులు నాయకులు యండమూరి కృష్ణ, జామి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనాసుర వాల్ పోస్టర్లను చించి టీడీపీ నాయకులు నిరసన



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : దుర్గామాత చేతిలో నరకాసురుడు అంతం అయినట్లు నేడు ఆంధ్ర ప్రజలను పట్టి పీడిస్తున్న వై సి పి ని చిత్తు చిత్తుగా ఓడించుటకు ఆంధ్ర ప్రజలు సమేకం కావాలని టి డి పి భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు పిలుపునిచ్చారు.భీమిలి టి డి పి కార్యాలయంలో జరిగిన జగన్నాసుర కార్యక్రమంలో భాగంగా కోరాడ రాజబాబు మాట్లాడారు. వైకాపాకు చెందిన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డిని నమ్మడం లేదని అన్నారు.

ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. నా నమ్మకం నీవే జగన్ అనే కొత్త నాటకానికి తెరతీశారని అన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా లాంటి ఎన్నో అరాచకాలతో రాష్ట్రం ఎ 1గా ఉందని దుయ్యబట్టారు. జగన్నాసుర రాష్ట్ర పాలనకు నూకలు చల్లే రోజులు దగ్గర పడ్డాయని, దీనికి నిదర్శనం మంత్రులు, ఎమ్మెల్యేలు గడప గడపకు కార్యక్రమానికి వెళితే అక్కడ ప్రజల తిరుగుబాటే ఒక ఉదాహరణ అని అన్నారు. మరలా ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండగలరని అన్నారు.. జగన్నాసుర పాలనకు అంతం దగ్గర పడిందని చెప్తూ జగనాసుర వాల్ పోస్టర్లను చించి నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లా వెంకట్రావు ఓనరాశి అప్పలరాజు నాగోతి శివాజీ మీసాల సత్యనారాయణ గన్రెడ్డి రమేష్ బొద్దాపు శ్రీనివాస కోరాడ రమణ విశాఖ పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్ జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ చిలక నర్సింగరావు గరే సదానంద సెక్రెటరీ నాగేశ్వరరావు బలిరెడ్డి మల్లికార్జునరావు చంటి నరవ రామారావు షినగం శివ మారోజు సంజీవ్ కుమార్ వాసుపల్లి వంశీ తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కొట్టుచే సత్యదేవుని చరిత్ర పుస్తకం ఆవిష్కరణ



అన్నవరం కొండపైన సత్యదేవుని మహత్యం చరిత్ర కు సంబంధించి బొమ్మలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొట్టు సత్యనారాయణ

అన్నవరం, విజయభాను న్యూస్ : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి మహత్యం మరియు చరిత్ర కు సంబంధించి బొమ్మలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి కొట్టు సోమ వారం రాత్రి రాత్రి కొండపైకి ఇచ్చేసారు ఈ సంద ర్భంగా మంత్రికి దేవస్థానం ఈవో దేవస్థానం ఎస్ ఆజాద్ ఆలయ మర్యాదలతో స్వాగతిం చారు అనంతరం మంత్రి కొట్టు కుటుంబ సమే తంగా స్వామివారి దర్శించు కున్నారు ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్య నారాయణకు వేద ఆశీస్సులు నిర్వహించారు ఈవో ఎస్ ఆజాద్ మంత్రికి స్వామి వారి జ్ఞాపికను ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాదు ఏసీ రమేష్ బాబు పాలక మండల సభ్యులు పి.అర్. ఓ కృష్ణారావు పాల్గొన్నారు.

# వెంకన్న ఉత్సవాల్లో గతమే ఘనం అంటున్న భక్తులు

## విద్యుత్ వెలుగుల ఏర్పాటుపై భక్తుల అసంతృప్తి



అరకులోయ (విజయభాను న్యూస్) : పర్యాటక కేంద్రమైన అరకులోయ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయలయంలో గత నెల 30వ తేదీ నుండి కల్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి.ఈ కళ్యాణ ఉత్సవాల కోసం ఈఏడాది కొత్త ఉత్సవ కమిటీ ఏర్పాటు అయింది.రాజకీయ నాయకులు ఉద్యోగులు వ్యాపారులు స్థానిక ప్రజలతో కలిపి ఉత్సవ కమిటీ రూపొందింది. దీంతో ఈఏడాది కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని భక్తులంతా భావించారు.అయితే అందుకు విరుద్ధంగా జరుగుతుండడంతో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గత ఏడాది క్రితం వెంకన్న కళ్యాణ మహోత్సవాలు జరిగేరోజు భారీగా బాణసంచా వెలిగించేవారు.గత ఏడాది లాగానే ఈయేడాది కూడా ఎటువంటి టపాసులు శబ్దాలు వినకపోవడంతో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా ఏడాది క్రితం కల్యాణ మహోత్సవాలు జరిగేటప్పుడు అరకులోయ పోలీస్ స్టేషన్ నుండి సేరికల్చర్ కార్యాలయం వరకు విద్యుత్ దీపాల అలంకరణతో పాటు మధ్య మధ్యలో పెద్ద పెద్ద విద్యుత్ దీపాల హోర్డింగులు దేవతామూర్తుల గుర్తుచేసే విభిన్న అందమైన విద్యుత్ కటౌట్లు దర్శనమిచ్చేవి.అయితే గత ఏడాది లాగానే ఈ ఏడాది అటువంటివి ఎక్కడ కానా రాకపోవడంతో భక్తులు ఆచార్యనినికి గురవుతున్నారు.వెంకన్న కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరగవలసి ఉండగా ఉత్సవ కమిటీ నిర్లక్ష్యం వలన ఈఏడాది ఉత్సవాలు నిరుత్సాహంగా జరుగుతున్నాయని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు.కొత్త కమిటీ ఉత్సాహంగా లేకపోవడం అంతేకాకుండా కమిటీ సభ్యులలో ఏమాత్రం అనుభవం లేని వారిని కమిటీ సభ్యులుగా నియమించడం వలన వెంకన్న కల్యాణ మహోత్సవాలు వైభవోపేతంగా జరగడం లేదని పలువురు భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వెంకన్న ఉత్సవాలపై బస్సులలో గ్రామాలలో గోడపత్రికలతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించేవారు అయితే ఈ ఏడాది ప్రచారంతోపాటు ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని ఈ ప్రాంత వాసులు అంటున్నారు.వినోద కార్యక్రమాలు ఎంపికలో కూడా ఉత్సవ కమిటీ నిర్వాహకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మొదటి రోజు కార్యక్రమాలే తెలియజేస్తున్నాయని పలువురు చెప్పుకుంటున్నారు.ఉత్సాహ కమిటీలుగా ఏర్పడి ఎక్కడికక్కడ గొప్పలు చెప్పుకోవడం కాదని వెంకన్న కల్యాణ ఉత్సాహాలు కూడా అంతే గొప్పగా జరపాలని భక్తులు అంటున్నారు.ఉత్సవ కమిటీ లో కొంతమంది సభ్యుల నిర్వాహకం వలనే ఈఏడాది ఉత్సవాల్లో లోటుపాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు.భక్తుల ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని బాత్ రూమ్ కూడా ఏర్పాటు చేయాలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నిర్వహించే ఉత్సాహాలలోనైనా ఎటువంటి లోటుపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సమర్థవంతంగా పనిచేసే వారినే ఉత్సాహ కమిటీలో సభ్యులుగా చేర్చుకోవాలని ఈప్రాంత ప్రజలు సలహాలు సూచనలు ఇస్తున్నారు.ఇంకా రెండురోజు గడువు ఉండడంతో ఈ రెండు రోజునైనా నిర్వాహకులు లోటుపాట్లు సరిదిద్దుకొని చివరి రెండు రోజులు వేడుకలునైనా ఘనంగా నిర్వహిస్తారో లేదో వేచి చూడాలని భక్తులు ముక్తకంఠంతో అంటున్నారు.

# చిలకలగెడ్డ పంచాయతీలో చట్టవిరుద్ధంగా గిరిజనేతురుల కడుతున్న ఇళ్లను వెంటనే ఆపాలి

## ఈ అక్రమ కట్టడాలకు సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి... చిలకలగెడ్డ పంచాయతీ కేంద్రంలో చిన్నారి అనే గిరిజనేతరాలు చట్ట విరుద్ధంగా నిర్మిస్తున్న ఇళ్లని తొలగించి అమె పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు సోమవారం అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం వెళ్లిన జెడ్పీటీసీ అక్కడ ఉన్న అధికారులు ఈఓపిఆర్డీ మల్లేశ్వరరావు,కు కంప్లైంట్ ఇచ్చారు,అక్రమాలను కట్టడాలకు సహాయసహకారాలు అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు, చిలకలగెడ్డ పంచాయతీ కేంద్రంలో అక్రమంగా 1/70 చట్టానికి విరుద్ధంగా చిన్నారి అనే గిజనేతరాలు అర్ధ రాత్రులు స్లాబులు వేసి చట్టాలను ఉల్లంఘించి ఇళ్లు నిర్మిస్తున్నారని అక్కడ స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు వెంటనే అక్రమ కట్టడాలు తొలగించి అమ్మె పై రెవెన్యూ అధికారులు ఎల్టీఆర్ కేసు నమోదు చేసి అమ్మె నిర్మిస్తున్న ఇళ్లు కూల్చి వేయాలని చట్టాలను కాపాడాల్సిన అధికారులే ఆక్రమణ దారులకు చుట్టమై ఆక్రమణ చేసి ఇళ్లులు పునాదులు వేస్తున్న గోడలు కడుతున్న స్లాబులు వేస్తున్న మండల అధికారుల సహకారం సంపూర్ణంగా అందడం అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లితే వారికి ఇంటి పనులు ఉన్నాయి ఎల్.పి.సి లు ఉన్నాయి అన్ని సమాధానం చెబుతున్నారు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు ఈకార్యక్రమంలో పంచా యతీ సర్పంచ్ మజ్జి అప్పారావు టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య సీపీఎం నాయకులు గెమ్మెల దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా మేడే సంబరాలు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు... : సిపిఐ పార్టీ కార్యాలయంలో మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముందుగా సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు డి బిమలమ్మ మాట్లాడుతూ:137 వ ,అంతర్జాతీయ ప్రపంచ కార్మికుల దినోత్సవ మేడే, ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కావాలని చెప్పి అనేకమంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తే అనేకమంది కార్మికులను పొట్టన పెట్టుకున్న బెదరక చెదరక అనేకమంది కార్మికులు ప్రాణాలు ప్రాణంగా పెట్టి ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న ఘనత ప్రపంచ కార్మికులదని అనేకమంది ప్రాణాలు ఫణంగా పెట్టి సాధించుకున్నా కార్మిక చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనగ తొక్కుతూ ప్రభుత్వ రంగ సంస్థలంతా కూడా ప్రైవేటుపరం చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని సాగనంపితే తప్ప కార్మిక చట్టాలు ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ నీరుగారిస్తున్నారని అదేవిధంగా గిరిజన ప్రాంతంలో గిరిజనులను నిర్వాసితులు చేయడం కోసం హైడ్రో పవర్ ప్రాజెక్టును తీసుకురావడం జరిగిందని బాక్సైట్ స్ఫూర్తితో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ తిప్పికొడతామని , అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బోయ వాల్మీకుల తీర్మానం తక్షణమే రద్దు చేయాలని, గిరిజన ప్రాంతంలో వందకు వందశాతం గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన మారుమూల ప్రాంతాలకు తాగునీరు సాగునీరు రోడ్డు విద్యుత్తు సౌకర్యం నోచుకోలేని అనేక గ్రామాలు ఉన్నాయని వాటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనులు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తుందన్నారు కార్మిక వర్గం అనేక ఉద్యమాలు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఆనాడు చికాగో లో 8 గంటల పని దినం కోసం కార్మికులు పోరాటం నడిపి సాధించుకున్న హక్కును నేడు మన దేశంలో మోడీ ప్రభుత్వం 12గంటల పనిదినాలు కు పెంచి యాజమాన్యాలకు అనుగుణంగా చట్టాలను చేస్తుందని, కాబట్టి కార్మిక వర్గం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడటం కోసం మరిన్ని సమరసిర పోరాటానికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింహాచలం జిల్లా సమితి సభ్యులు సింహాద్రి, లక్ష్మణరావు, చంటిబాబు లక్ష్మణ్, కే రవి ప్రసాద్, ఏం చంటిబాబు కే వెంకటరావు కే సంతోష్ కుమార్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా కార్మికుల ఏకైక పండుగ 'మే డే'




ములగాడ (విజయభాను న్యూస్): పారి శ్రామిక ప్రాంతం ఇంటాక్ కార్యకర్తల ఆధ్వర్యంలో, జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి బోగ విల్లి నాగభూషణం నాయకత్వంలో సోమవారం 137వ మే డే. సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోరమండల్ సంస్థ దగ్గర గల ఇంటాక్ ఆఫీస్ నుంచి శ్రీహరిపురం, యారాడా పార్కు, రామకృష్ణాపురం, వెంకన్నపాలెం మీదుగా మల్కాపురం వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా జిల్లా ఇంటాక్ అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు జరుపుకునే ఏకైక పండుగ మే డే మాత్రమేనని అన్నారు. భారతదేశ స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పోరాటాలు చేసి ,ఒప్పించి, సాధించుకున్న అనేక కార్మిక హక్కులను నేటి పాలక కేంద్ర ప్రభుత్వము అన్ని కార్మిక సంఘాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలో తోసి, యాజ మాన్యాలకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా ' నాలుగు కార్మిక కోడ్ లను" తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా చేయాలని ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.దేశ సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, బడా పారిశ్రామికవేత్తల ముసుగులో బిజెపి ప్రభుత్వము కారు చౌకగా కొనివేస్తూ, ప్రభుత్వ సంపదలను కొల్లగొడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి ,దేశ సంపదని కాపాడుకోవడానికి , అన్ని కార్మిక సంఘాలతో పాటు అన్ని రాజకీయాలు కలిసికట్టుగా బిజెపి ప్రభుత్వం మీద దాడి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయ కులు తాతబాబు, అగస్టీన్, నాగరాజు, అసంఘటిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులతో పేదరిక నిర్మూలన - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు.. పేదరిక నిర్మూ లనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. జిల్లాలో ప్రతీ రోజు లక్ష మంది కూలీలకు పనులు కల్పించాలని ఆదేశిం చారు. ప్రతీ మండలంలో లేబరెబలైజేషన్ పెరగాలన్నారు. సోమవారం ఎంపిడీ ఓలు, ఉపాధిహామీ అధికారులు, వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని పేర్కొన్నారు. పెదబయలు మండలం ఇంజరి, కిల్లంకోట, ముంచంగి పుట్టు మండలం రంగబయలు వంటి మారుమూల గ్రామాలకు పనులు గుర్తించి జాబ్ కార్డు కలిగిన ప్రతీ లబ్ధిదారునికి పనులు కల్పించాలని చెప్పారు. ఆధార్ సీడింగ్ చేయాలన్నారు. ఆధార్ కార్డులు లేని వారికి మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు అందించాలన్నారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలకు నిధులు విడుదలయ్యాయని ప్రభుత్వ ప్రాధన్యాతా భవన నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాల పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేయాలని అన్నారు. 0–5 ఏళ్ల పిల్లలకు ఆధార్ కార్డు కోసం అవసరమైన జనన ధృవీకరణ పత్రాలు జారీకి ప్రతిపాదలను పంపిస్తే వెంటనే అనుమతులు జారీ చేస్తామని చెప్పారు.

అదేవిధంగ గర్భవతులకు ఆర్సిహెచ్ ఐడిని రూపొందించి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అందిచాలన్నారు.

రైతులందరికి రైతు భరోసా అందించే విధంగా వ్యవసాయా ధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తామని దానికి అవసరమై దస్త్రం సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.

# పోలీస్ స్పందనలో నేరుగా వినతులు స్వీకరించిన నగర సిపి త్రివిక్రమ వర్మ




విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ, ఐ.పి.ఎస్., ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించినారు. ఈ స్పందన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్, డి.సి.పి(క్రైమ్స్) తో కలిసి నగర పోలీసు అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం లో పాల్గొన్నారు.

సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 38 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా అందజేసినారు. సి.పి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ను సత్కరించిన నగర సిపి



విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్) : ఉద్యోగ విరమణ చేసిన ఆర్.శివ రామచంద్ర రావు ఏ.ఎస్.ఐ -2368 ని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ తమ కార్యాలయం నందు శాలువా తో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆర్.శివ రామ చంద్ర రావు, ఏ.ఎస్.ఐ -2368 గారు 1984 న స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులలో చేరారు, 2012 లో హెడ్ కానిస్టేబుల్ గా,2020 లో ఏ.ఎస్.ఐ గా ప్రమోషన్ తో పాటు పలు క్యాష్ రివార్డులు పొందారు.ఈ సందర్భంగా సి.పి సదరు ఏ.ఎస్.ఐ ని, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోలీస్ శాఖలో 38 ఏళ్ళ సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు, కుటుంబ సభ్యుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

# 'జోరు వానలో యువ కార్మికుల నిరసన'

గాజువాక (విజయభాను న్యూస్ ) : స్టీల్ ప్లాంట్లో ఉక్కు యువ కార్మికులు జోరుగా కురుస్తున్న వానను లెక్కచేయకుండా వందలాది యువ కార్మికులు నిరసన తెలిపారు. సోమవారం మేడే వేడుకలను బహిష్కరించి ఉక్కు యువ కార్మికులు బాధను ప్ల కార్డులు పట్టుకొని ప్రదర్శన నిర్వహించారు.

గత కొన్ని సంవత్సరాలుగా ఉక్కు యువ కార్మికులు ఎన్నో ఆర్థికపరమైన బెనిఫిట్స్ కోల్పోయామని, 2017 వేతన ఒప్పందం అక్టోబర్ 2021లో ఎంజెసిఎస్లో ఎం.ఓ.యు జరిగిన అమలు చేయడం లేదన్నారు.



# గంగవరంలో మే డే వేడుకలు




గాజువాక (విజయభాను న్యూస్) : నియోజకవర్గం గంగవరంలో సిపిఐ దాని అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను స్థానిక నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. హక్కుల సాధన కోసం కార్మికులందరూ కృషి చేయాలని అన్నారు.

# ఘనంగా అన్నసమారాధన

ములగాడ (విజయభాను న్యూస్ ): శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు జయంతి సందర్భంగా మల్కాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు అన్న సమారాధన మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మల్కాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 60వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్,61వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి సోమేశ్ అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మాచర్ల అనంతరావు,పొట్ట రాజు,ఎన్ఎస్ఆర్ గుప్తా, కంచర్ల సత్యనారాయణ,సాయిరాం,వెంకట్రావు,చీమకుర్తి శ్రీనివాసరావు,రామారావు,పాలూరి చంద్రశేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో ప్రజల నుండి వచ్చే స్పందన వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జాయింట్ కలెక్టర్ కె .యస్ విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , ఇతర అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ .మల్లికార్జున మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెండింగ్ దరఖాస్థులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈనెల 9 వ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభించు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం యొక్క వివరాలు అధికారులందరూ ముందుగానే తెలుసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను మరింత నాణ్యతగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు 'జగనన్న కు చెబుదాం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరూ అత్యంత ప్రాధాన్యత కల్పించి అర్జీలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : కలెక్టర్ ఈనెల మూడవ తేదీన విశాఖ జిల్లాలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ .మల్లికార్జున తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనబోవు ఉద్యోగులు యొక్క వివరములు కలెక్టరేట్ కార్యాలయానికి ముందుగానే సమర్పించి పాసులు తీసుకోవాలని అన్నారు . పాసులు లేకుండా ఎవరికి అనుమతి లేదని చెప్పారు. అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 49 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ వర్మ ,పోలీస్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు .

# ఎడుస్కిల్స్‌తో గీతం అవగాహన ఒప్పందం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ఇండస్ట్రీ-4.0 అవసరాలకు తగిన విధంగా ఇంజనీరింగ్ యవతలో డిజిటల్ నైపుణ్యాలను పెంచడానికి ప్రముఖ శిక్షణ సంస్థ ఎడుస్కిల్స్ ఫౌండేషన్‌తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం తేది: 01-05-2023న అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ఎకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు ఎడుస్కిల్స్ ఫౌండేషన్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా గీతం ఎకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగిన విధంగా నైపుణ్యాలను పెంచే ఉద్దేశ్యంలో గీతం ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తోందని వెల్లడించారు. ఎడుస్కిల్స్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ కార్పోరేట్ సంస్థలు జునిపర్ నెట్‌వర్క్, సెలోనిస్, యూపాత్, బ్లూప్రిజమ్, పాలోఆల్టో, మైక్రోచిప్, ఆల్టిక్స్‌లతో గీతంకు అనుబంధం ఏర్పడుతుందని, విద్యార్ధులకు నైపుణ్యాల పెంపునకు అది దోహదపడగలదన్నారు. పరిశ్రమలలో క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్ ప్రోసెస్ ఆటోమేషన్, కృత్రిమ మేధ, మిషన్‌లెర్నింగ్‌లపై గీతం విద్యార్ధులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు లభిస్తాయన్నారు.

గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ ఎస్.వంశీకిరణ్ మాట్లాడుతూ అవగాహన ఒప్పందం ద్వారా గీతం అధ్యాపకులకు శిక్షణ, పరిశ్రమలతో కలిసి కార్యక్రమాల నిర్వహణ, విద్యార్ధులకు మెరుగైన ఉద్యోగావకాశాలు లభించగలవన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "స్పందన"కు 28 వినతులు



విశాఖపట్నం, మే-1:- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెండవ జోన్ కు 5, మూడవ జోన్ కు 3, నాల్గవ జోన్ కు 2, ఐదవ జోన్ కు 6, ఆరవ జోనుకు 5, ఎనిమిదవ జోన్ కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 3 ఫిర్యాదులు, మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో రెవెన్యూ నకు 3, ప్రజారోగ్యానికి 2, టౌన్ ప్లానింగ్ కు 18, ఇంజినీరింగ్ కు 5 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, సెక్రటరీ పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మజ, డిపిఓ చంద్రిక, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, డిసిపిలు, ఏసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశల, ఆకాంక్షల సౌధాలకు పునాదులు తల్లిదండ్రులే

**- ఏయూ ఇంజనీరింగ్‌లో 1001 మందికి 1597 ఉద్యోగాలు**

**- ఒకే వేదికపై విద్యార్థులకు అందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** విద్యార్థుల ఆశల, ఆకాంక్షల సౌధాలకు పునాదులు తల్లిదండ్రులేనని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మీ అభ్యున్నతికోసం తల్లిదండ్రులు చేసిన త్యాగాలను,వారి కష్టాన్ని మరువరాదన్నారు. సోమవారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎచీవర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. 1597ఉద్యోగాలు సాధించిన 1001 విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, వారికి విద్యార్థులతో సన్మానం చేసి, తల్లిదండ్రుల పాదాలకు విద్యార్థులు నమస్కరించి, ఆశీస్సులు తీసుకునే విధంగా వినూత్నంగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి మనం అందించే నిజమైన ఆస్థి విద్య అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఇదే వేదికపై నుంచి చెప్పిన మాటలు మరువలేదన్నారు. వర్సిటీలో చదివిన ప్రతీ విద్యార్థి ఉద్యోగం పొందడం, ఉద్యోగం ఇచ్చే స్థాయికి తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వర్సిటీ పనిచేస్తోందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మౌళిక వసతులను తీర్చిదిద్దామన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగిగా మారే ప్రయాణంలో ఎన్నో సవాళ్లు వస్తాయని, వాటిని స్వీకరించడం,సాధించి చూపడం అలవాటు చేసుకోవాలన్నారు. మీ భవిష్యత్ జీవితాన్ని మీ ప్రవర్తన, లక్షణాలు ఎంత గానో ప్రభావితం చేస్తాయని, వీటిని నిరంతరం మెరుగుపరచుకోవాలని సూచించారు. అభివృద్ధి కేంద్రంగా ఏయూ విద్యార్థులు నిలుస్తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. నేను చేయగలను ఆనే భావన, మీమై మీరు నమ్మకం కలిగి ఉండటం మిమ్మల్ని ఉన్నతంగా నడిపిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. విశ్వవిద్యాలయంలో మైదానాలను అభివృద్ధి చేసిన విధానం, వర్సిటీ స్వయం సంవృద్ధి సాధించే దిశగా ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను వివరించారు.

ఈ బ్యాచ్ విద్యార్థులు కోవిడ్ పరిస్థితులను, ఆన్‌లైన్ బోధనను, ఆఫ్‌లైన్ పరీక్షలు వంటి ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నేడు విజయవంతంగా వెళుతున్నారని, వీరికి సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. వర్సిటీ అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి ఏయూ అధికారులు తీసుకున్న ప్రతీ నిర్ణయాన్ని స్వాగతించి, ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

భవిష్యత్తులో కూడా వర్సిటీపై ఇదేవిధమై ప్రేమను, అభిమానాన్ని అందించాలని సూచించారు. కోవిడ్ పరిస్థితులు ఉన్నా సకాలంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలు అందించిన ఏకైక విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ విలువల వ్యవస్థకు వారసులుగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు.

రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ వినయ సంపన్నలుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి మాట్లాడుతూ వర్సిటీ చరిత్రలో తొలిసారిగా ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ తొలి ఉద్యోగం జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ విభాగం డైరెక్టర్ జి.వి.ఆర్ మూర్తి, విభాగాధిపతులు, ఆచార్యులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎడుస్కిల్స్‌తో గీతం అవగాహన ఒప్పందం

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ఇండస్ట్రీ-4.0 అవసరాలకు తగిన విధంగా ఇంజనీరింగ్ యవతలో డిజిటల్ నైపుణ్యాలను పెంచడానికి ప్రముఖ శిక్షణ సంస్థ ఎడుస్కిల్స్ పౌండేషన్‌తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం తేది: 01-05-2023న అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ఎకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు ఎడుస్కిల్స్ ఫౌండేషన్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం ఎకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగిన విధంగా నైపుణ్యాలను పెంచే ఉద్దేశ్యంలో గీతం ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తోందని వెల్లడించారు.




# కార్మికలోకానికి సీఎం జగన్మోహన్ రెడ్డి వెన్నుదన్ను

**- పార్టీ పేరులోనే కార్మికులకు ప్రత్యేక స్థానం ఉంది**

**- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసిపి పూర్తిగా వ్యతిరేకం**

**- మేడే సభలో రాష్ట్ర పరిసర శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**

మద్దిలపాలెం (విజయభాను న్యూస్):: కార్మికు లోకానికి వెన్నుదన్నుగా నిలిచింది ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఒక్కరేనని, పార్టీ పేరులోనే కార్మికులకు ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేడే సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు కలడిండి బద్రీనాథ్ నేతృత్వంలో నగరంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం కార్మిక దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పలు కార్మిక ఉద్యమాలలో పాల్గొన్నారు అని చెప్పారు. అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు కోసం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారో అందరికీ తెలుసని ఆయన అన్నారు. రాష్ట్రంలో స్థాపించి పరిశ్రమలలో 75% ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి దానిని అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదేని అని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని అమర్నాథ్ వివరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తప్పు పట్టాలని ప్రతిపక్షాలు అనేక విమర్శలు చేస్తున్నాయని, ఇందులో ఏమాత్రం నిజం లేదని అమర్నాథ్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటినుంచి, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిందని తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు సంపూర్ణంగా ఉందని అమర్నాథ్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటేకరించకూడదన్నదే మా నినాదమని ఆయన స్పష్టం చేశారు. కొద్ది రోజుల కిందట ప్రధాని మోదీ విశాఖ వచ్చినప్పుడు కూడా తనకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప, వేరే అవసరాలు లేవని జగన్మోహన్ రెడ్డి కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారని దీన్నిబట్టి స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను విశ్వసించవద్దని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో భాగంగానే మూలపేట పోర్టు, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖలో అదాని డేటా సెంటర్ కు శంకుస్థాపనలు చేస్తున్నారని అమర్నాథ్ పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే భోగాపురం ఎయిర్పోర్ట్ కు శంకుస్థాపన చేసి చంద్రబాబు చేతులు దులుపుకొన్నారని, తమ ప్రభుత్వం అన్ని అనుమతులు తెచ్చుకున్న తర్వాతే శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. సమీప భవిష్యత్తులో మరిన్ని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి రంగం సిద్ధం చేస్తోందని అమర్నాథ్ చెప్పారు.

మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ తగరపువలస జూట్ మిల్లు 20 సంవత్సరాల పాటు మూత పడినప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే జూట్ మిల్ కార్మికులకు 20 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించిందని చెప్పారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని కూడా తెలుగుదేశం ప్రభుత్వమే మూయించిందని ఆయన చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ ఎయిర్పోర్టులో ప్లాంట్ కార్మికులతో గంటన్నర పాటు చర్చలు జరిపారని, ప్లాంటు ప్రైవేటీకరణ కాదని జగన్మోహన్ రెడ్డి విశ్వసిస్తున్నారని అవంతి చెప్పారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో మొట్టమొదట పాల్గొన్నది వైసిపి అని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పించారని ఆయన చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని మంత్రి అమర్నాథ్ కు అవంతి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాజీనామా చేసినట్టు గంటా శ్రీనివాస్ చెప్పుకుంటున్నారని,



అలా అయితే గత ఎమ్మెల్సీ ఆయన ఎన్నికల్లో ఆయన ఎందుకు ఓటు వేసారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు విమర్శించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించే విషయంలో జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలను చేపట్టి మనసున్న నాయకుడిగా నిరూపించుకున్నారని చెప్పారు.

ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకిస్తూనే వస్తుందని, అయితే ప్రతిపక్షాలు ప్రజలను మభ్యపెట్టడానికి అనేక ప్రకటనలు చేస్తున్నాయని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని జగన్మోహన్ రెడ్డి కార్మికులకు ఇప్పటికే భరోసా ఇచ్చారని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘం నాయకుడు మస్తానప్ప మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ దేశానికి గర్వకారణం అని, దీనిని ప్రైవేటీకరించాలన్న ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ పార్టీ స్టీల్ ప్లాంట్ కార్మిక పోరాటానికి మద్దతునిస్తోందని చెప్పారు.

### పక్కి దివాకర్ కి సంతాపం...

విశాఖ పట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు , బి.సి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ కి సభ సంతాపం తెలియ చేసింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గోలాగాని హరి వెంకట కుమారి,సమన్వయ కర్తలు కే.కే రాజు, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామ్మయ్య ,రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు జాన్ వెస్లీ, సుజాత సత్యనారాయణ, అప్పల కొండ, కే.వి బాబా,తుళ్ళి చంద్ర శేఖర్, మారుతి ప్రసాద్,అల్లంపల్లి రాజ బాబు,కంపా హనోక్,జిల్లా అనుబంధ అధ్యక్షుల ఆడాల కృపా జ్యోతి, బోని శివ రామ కృష్ణ, వక చంద్ర శేఖర్ రెడ్డి,అప్పన పార్టీ నాయుకులురవి రెడ్డి, పేర్ల విజయ చంద్ర ,నడింపల్లి కృష్ణమ్ రాజు,ద్రోణంరాజు శ్రీ వత్సవ, పెడాడ రమణి కుమారి,పిలా వెంకటలక్ష్మి, కార్పొరేటర్లు బాణాల శ్రీనివాస్, అల్లు శంకర్ రావు,బిపిన్ కుమార్ జైన్ , అప్పల రత్నం,రెయ్యి వెంకట రమణ, చొక్కర శేఖర్ తదితరలు పాల్గొన్నారు.వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, వైసిపి మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు...

వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకుడు సుబ్బారెడ్డి అని, ఆయన దీర్ఘాయుష్షుతో, సుఖ సంతోషాలతో ఉండాలని నాయకులు కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో వైసిపిని గెలిపించేందుకు సుబ్బారెడ్డి వెంట నడుస్తామని నాయకులు చెప్పారు.

అంతకుముందు పార్టీకార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ పతాకాన్ని మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com